28 నుంచి 'కేసీఆర్' సినిమా ఉచిత ప్రదర్శన

చేర్యాల, నవంబర్ 23: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని వీరభద్ర థియేటర్‌లో ఈనెల 28 నుంచి కేసీఆర్ చిత్రం ఉచితంగా ప్రదర్శించనున్నట్లు పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, కొమురవెల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ మండల, గ్రామశాఖ స్థాయి అన్ని విభాగాల నాయకులు, మహిళా, మైనార్టీ, రైతు, యువజన, విద్యార్థి నాయకులు చిత్రాన్ని వీక్షించాలని ఆయన కోరారు.

ఘనంగా సత్యసాయి బాబా జయంతి

బాబాను దర్శించుకుంటున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, నవంబర్ 23: ఘనంగా సత్యసాయి బాబా 99వ జయంతిని గజ్వేల్‌లోని సత్యసాయి మందిరంలో శనివారం నిర్వహించారు. బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు ఉలువలతో రూపొందించిన భారీ బాబా చిత్రాన్ని దర్శించుకున్నారు. రామకోటి సేవలను ప్రతాప్‌రెడ్డి అభినందించారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, రిటైర్డు ఎంఈవో సుకేందర్, కన్వీనర్ చెలిమేటి వెంకటేశం, కౌన్సిలర్ గంగిశేట్టి చందనరవీందర్, గుంటుక రాజు,నవాజ్‌మీరాలు, శంకరయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరించాలి

ప్రభుత్వ సలహాదారుడికి వినతిపత్రం అందజేస్తున్న నాగపురి రాజలింగం

చేర్యాల, నవంబర్ 23: చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలను కలిపి చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తమకు అన్ని విధాలుగా సహకరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం శనివారం హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాలుగు మండలాలకు చెందిన ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ ప్రధాన సలహాదారుడికి వివరించారు.దీనికి స్పందించిన ఆయన రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు తనవంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో నాగపురి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రూ.31లక్షలతో నల్లపోచమ్మ ఆలయం అభివృద్ధి

చేర్యాల, నవంబర్ 23 : మండలంలోని నాగపురి గ్రామ శివారులో ఉన్న నల్లపోచమ్మ ఆలయాన్ని రూ.31లక్షలతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి దేవాదాయశాఖకు పంపించినట్లు ఆలయ చైర్మన్ గూడెపు మహేశ్ తెలిపారు.శనివారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సారథ్యంలో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే రూ.5లక్షలతో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు.నీటి సమస్య పరిష్కారించేందుకు సంబంధిత మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష జరిపినట్లు తెలిపారు. ఆలయ డైరెక్టర్లు కోట వెంకటస్వామి, సత్తయ్య, నాయకులు చెన్నమల్ల బాబు, ఎల్లం పాల్గొన్నారు.

సర్కారు బడిలో మొక్కల పెంపకం

మొక్కలు నాటుతున్న హెచ్ఎం, కార్యదర్శి

చేర్యాల, నవంబర్ 23: మండలంలోని శభాష్‌గూడెం పాఠశాలలో శనివారం పంచాయతీ కార్యదర్శి రాగుల రాంబాబు, హెచ్ఎం మరాఠీ సంతోష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యదర్శి, హెచ్ఎం మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ఆవరణలో నిత్యం మనం ఉపయోగించే కరివేపాకు, మునగతో పాటు పూల మొక్కల పెంపకం చేపట్టినట్లు తెలిపారు.మొక్కల పెంపకం పై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండకింది స్వప్న, రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్ రజిత, ఏఎన్ఎం పడాల రజిత, ఆశ వర్కర్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

చేర్యాల, నవంబర్ 23: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆకునూరు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అయోధ్య కోరారు. శనివారం మండలంలోని ఆకునూరు గ్రామ పాఠశాలలో 1, 5, 6 అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఈసీసీఈ డేలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్ని వసతులు ఉన్నాయని, తల్లిదండ్రులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ సత్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఉమారాణి, ప్రణీత, సువర్ణ, రేణుక, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కొమురవెల్లి పాఠశాలలో మాక్ పోలింగ్

మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

కొమురవెల్లి, నవంబర్23: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు వచ్చిన ఓట్లను లెక్కించారు. కార్యక్రమంలో కొండపాక, కొమురవెల్లి ఎంఈవోలు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభయ యాప్‌పై అవగాహన

సిద్దిపేట టౌన్, నవంబర్ 23: ఆపద సమయంలో అభయ యాప్‌ను విగియోగించుకోవాలని సిద్దిపేట ట్రాఫిక్ ఎస్సై గోపాల్‌రెడ్డి సూచించారు. అభయ యాప్‌పై సిద్దిపేట పట్టణంలో శనివారం పలు ప్రధాన చౌరస్తాలో విద్యార్థులు, ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై షేక్ మహబూబ్

సిద్దిపేట, నవంబర్ 23: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్, మాదక ద్రవ్యాలు, ఈవ్‌టీజింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్‌గౌడ్, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశ ఎంతో కీలకం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్23: జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. శనివారం ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గంజాయి, మత్తు పదార్థాలు, ఈవ్‌టీజింగ్, నూతన చట్టాలు తదితర అంశాలపై విద్యార్థులకు మద్దూరు పోలీసులు, హుస్నాబాద్ షీ టీమ్ సభ్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ధూళిమిట్ట మండల విద్యాశాఖ అధికారి మాడిశెట్టి మీనాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోవడంపై ఆగ్రహం

- మైనార్టీ 'గురుకులం'ను సందర్శించిన న్యాయమూర్తి

విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తి స్వాతిరెడ్డి

సిద్దిపేట, నవంబర్ 23: నాలుగు నెలల నుంచి విద్యార్థుల సమస్యలు పరిష్కరించక పోవడంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి స్వాతిరెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం సిద్దిపేట పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం న్యాయమూర్తి స్వాతిరెడ్డి మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని, ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రెండు రోజుల క్రితం మీడియాలో చూసి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ సరిగ్గా లేదని, వేడి నీరు కూడా ఇవ్వడం లేదని ప్రిన్సిపాల్, వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను యోగా, గేమ్స్ ఆడుకోనివ్వకపోవడం సరికాదన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, ప్రిన్సిపాల్ వ్యవహార శైలిని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

న్యాయవాదులకు ఫోరెన్సిక్‌పై అవగాహన

గజ్వేల్, నవంబర్ 23: గజ్వేల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం న్యాయవాదులకు ఫోరెన్సిక్‌పై ప్రోబ్ ల్యాబ్ డైరెక్టర్ మోహన్ ఎర్రోళ్లచే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక హాజరై మాట్లాడారు. ఇలాంటి అవగాహన సదస్సులు న్యాయవాదులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పండరి, న్యాయవాదులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం

గజ్వేల్‌లో కరపత్రాన్ని విడుదల చేస్తున్న డీబీఎఫ్ నాయకులు

గజ్వేల్, నవంబర్ 23: 75 ఏండ్ల భారత రాజ్యాంగ దినోత్సవం నుంచి జనవరి26 గణతంత్ర వేడుకల వరకు డీబీఎఫ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం నిర్వహిస్తున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండస్వామి తెలిపారు. శనివారం గజ్వేల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాన్ని విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. డిసెంబర్ 3న వికలాంగుల దినోత్సవం నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. డిసెంబర్ 6న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి స్ఫూర్తిని కొనసాగించాలని, డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం జరిపి హక్కులపై అవగాహన పెంపొందించాలన్నారు. జనవరి 3న చదువుల తల్లి సావిత్రీబాయి ఫూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణు, బాల్‌నర్సు,చంద్రం, వినోద పాల్గొన్నారు.

చేర్యాలలో కోర్టు పనుల పరిశీలన

కోర్టు పనులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

చేర్యాల, నవంబర్ 23 : త్వరలో చేర్యాలలో ప్రారంభం కానున్న మున్సిఫ్ కోర్టు భవనంలో కొనసాగుతున్న పనులను శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి పరిశీలించారు.పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రారంభం కానున్న కోర్టు భవనాన్ని పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధితశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. సూర్యనారయణమూర్తి, సీనియర్ సూపరింటెండెంట్ రవీందర్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, సీఐ శ్రీను, ఎస్సై నీరేష్, చేర్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూమిగారి మనోహర్, వైస్ ప్రెసిడెంట్ కాటం సురేందర్, జాయింట్ సెక్రటరీ పర్వతం రాములు, కోశాధికారి అంకని సురేందర్, సీనియర్ న్యాయవాది ఆరెళ్ల మహేందర్, న్యాయవాదులు మెరుగు రమేశ్, నీరటి వెంకటేశ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

రాయపోల్‌లో ఉచితంగా మందులు అందజేస్తున్న వైద్యులు

రాయపోల్, నవంబర్ 23: మండల కేంద్రంలో మోడిసిటీ దవాఖాన, లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ సౌజన్యంతో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. 120 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపణీ చేశారు. 42 మందికి ఆపరేషన్లు అవసరం కాగా వారిని మోడిసిటీ దవాఖానకు రిఫర్ చేశారు. వైద్యశిబిరంలో డాక్టర్లు చంద్రారెడ్డి, ప్రణవి,ప్రీతిశ్రీ, అక్షయ, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమాస్వామి,లయన్స్‌క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు మల్లేశంగౌడ్, జోనల్ చైర్మన్ నేతి శ్రీనివాస్, కోశాధికారి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సంతోష, మోడిసిటీ దవాఖాన సిబ్బంది శేఖర్, సంజేయ్, బాబు, రాకేశ్, సాయి, సుకేశ్, గ్రామ సీనియర్ నాయకులు కృష్టారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

ఆథ్లెటిక్ ఎంపిక పోటీలు

సిద్దిపేట,నవంబర్23: అథ్లెటిక్స్‌లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అథ్లెటిక్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ అన్నారు. శనివారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల వెంకట స్వామి గౌడ్, జిల్లా సైకిల్ సంఘం అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసులు, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి విక్రంరెడ్డి, మాజీ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పన్యాల రామేశ్వర్‌రెడ్డి, గ్యాదరి భిక్షపతి, బయ్యరపు కనకరెడ్డి, శిక్షకులు ప్రభాకర్, నిశాంక్‌గౌడ్, సాగర్, లీలా ఆనంద్, సంతోష్, లక్ష్మణ్ , శంకర్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశేష ఆకృతులతో దీపారాధన

విశేష ఆకృతులతో దీపారాధన చేసిన భక్తులు

వర్గల్, నవంబర్ 23: నాచగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న కార్తికమాస దీపారాధనలో భాగంగా శనివారం శివాలయం ఎదుట విశేష ఆకృతులతో కూడిన దీపాలను మహిళలు వెలిగించారు. హైదరాబాద్ చెందిన తీగుళ్ల రఘువీర్‌శర్మ బృందంచే భక్తిగీతాలాపన, శివ తాండవం నిర్వహించారు. ఆలయం తరపున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో అన్నపూర్ణ, సీనియర అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్, సిబ్బంది పాండు,నరేందర్‌గౌడ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు.

మొక్కలే సమస్త జీవులకు ఆధారం

గుడికందుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రేబర్తిలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎంఈవో వరదరాజు

తొగుట, నవంబర్ 23: మొక్కలే సమస్త జీవులకు ఆధారమని జడ్పీ పాఠశాల హెచ్ఎం అంజిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుడికందుల జడ్పీ పాఠశాలలో వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిరెడ్డి, వేణుమాధన్, హనుమారెడ్డి, భిక్షపతి,రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్23: సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మద్దూరు మండల విద్యాశాఖ అధికారి(ఎంఈవో) వరదరాజు కోరారు. శనివారం మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కరివేపాకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలన్నారు. మద్దూరు కేజీవీబీలో విద్యార్థులచే కరివేపాకు మొక్కలు నాటించారు. ఎంపీడీవో రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శులు మాధవ్‌జాదవ్, వెంకటేశ్వర్లు ఇన్‌చార్జి హెచ్ఎం చంద్రభాను, ఎస్వో స్వప్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమతులు లేని క్లినిక్‌లను సీజ్ చేస్తాం

మిరుదొడ్డిలో డయాగ్నోస్టిక్ సెంటర్‌ను సీజ్ చేస్తున్న జిల్లా వైద్యశాఖ అధికారులు

మిరుదొడ్డి నవంబర్ 23 :అనుమతులు లేకుండా పల్లెల్లో క్లినిక్‌లు ఏర్పాటు చేస్తే సీజ్ చేస్తామని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్,డిప్యూటీ డీఎంహెచ్‌వో రవళి అన్నారు. కలెక్టర్ మనుచౌదరి,డీఎంహెచ్‌వో శ్రవణ్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం మిరుదొడ్డిలో మల్లికార్జున్ క్లినిక్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంపై డయాగ్నోస్టిక్ సెంటర్‌ను సీజ్ చేసి మల్లికార్జున క్లినిక్ యజమానులకు షోకాజ్ నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో మిరుదొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌లో విద్యార్థులు నైపుణ్యం పొందాలి

విద్యార్థులకు డిక్షనరీలు అందజేస్తున్న తోట కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 23: ఇంగ్లిష్‌లో విద్యార్థులు నైపుణ్యం పొందాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మిరుదొడ్డి ప్రాథమిక పాఠశాలలో నైపుణ్యం ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిక్షనరీలు అందజేశారు. కార్యక్రమంలో నైపుణ్యం ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు మొగుళ్ల ఐలయ్య,మాజీ ఎంసీటీసీ గొట్టం బైరయ్య,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ పవన్

హుస్నాబాద్, నవంబర్ 23: గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకోవడం ఆరోగ్యానికి పెనుప్రమాదమని ఎక్సైజ్ సీఐ పవన్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు టీఎస్ మోడల్ స్కూల్‌లో మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై దామోదర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గిరిజన గురుకులంలో ఉచిత దంత వైద్య శిబిరం

విద్యార్థులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

హుస్నాబాద్, నవంబర్ 23: హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డలోని తెలంగాణ గిరిజన బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. సిద్దిపేటలోని శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో విద్యార్థులందరికీ దంతవైద్య పరీక్షలు చేశారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులు, టూత్ పేస్టులు పంపిణీ చేశారు. దంతాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి దవాఖాన వైద్యుడు డాక్టర్ ఎల్.శ్రీనివాస్‌నాయక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సాహితి, డాక్టర్ సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్

మర్కూక్, నవంబర్23: మండలంలోని పాండురంగాశ్రమంలో శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.రుక్మిణి కృష్ణభగవాన్ కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్యాణమూర్తులకు బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత పట్టువస్త్రాలు,బియ్యం సమర్పించారు. అనంతరం ఆశ్రమం నిర్వాహకులు ఆయన్ను సత్కరించారు.

విద్యార్థినులకు కరాటేలో శిక్షణ

హుస్నాబాద్, నవంబర్ 23: హుస్నాబాద్‌లోని జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు కరాటేలో శిక్షణ శనివారం ప్రారంభమైంది. కరాటే మాస్టర్ కంటె రాజు ఆధ్వర్యంలో విద్యార్థినులకు కరాటేలో మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీణ, ఉపాధ్యాయులు రూన్సీరాణి, శ్రావణి, శైలజ, శ్యామల, విద్యార్థినులు పాల్గొన్నారు.

సేవా మార్గంలో పయనిద్దాం

దుప్పట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు

హుస్నాబాద్, నవంబర్ 23: సమాజ సేవ, ఆధ్యాత్మిక ప్రచారమే అస్త్రంగా జీవితాంతం కృషి చేసిన శ్రీ సత్యసాయి సూచించిన సేవా మార్గంలో అందరూ పయనించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకట్ అన్నారు. శనివారం సత్యసాయి జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటంతో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. భజనలు, సంకీర్తనలతో భక్తులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సత్యసాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

గీతకార్మికుడికి పరామర్శ

కొమురవెల్లి, నవంబర్ 23: మండలంలోని మర్రిముచ్చాలలో పుల్లం నర్సింహులుగౌడ్ అనే గీత కార్మికుడు నాలుగు రోజుల క్రితం తాటిచెట్టు పై నుంచి జారిపడి గాయపడ్డాడు. బాధితుడిని శనివారం కల్లు గీతకార్మిక సంఘం మండలం అధ్యక్షుడు తాళ్లపల్లి రాజుగౌడ్ పరామర్శించారు. కార్యక్రమంలో కేజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు తురాయి నవీన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఘనమైన నర్సింహులుగౌడ్, యూత్ అధ్యక్షుడు కొయ్యడ నరేశ్‌గౌడ్, మండల నాయకులు ముత్యం కరుణాకర్‌గౌడ్, బత్తని నర్సింహులుగౌడ్, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాలయ్యగౌడ్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

సిద్దిపేట కలెక్టరేట్, నవంబర్ 23: మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష సందర్భంగా జిల్లాలోని తొమ్మిది పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సిద్దిపేట సీపీ డాక్టర్ అనురాధ తెలిపారు. ఆదివారం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఉన్నందున ఉదయం ఆరు నుంచి సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు

సిద్దిపేట, నవంబర్ 23: సిద్దిపేట పట్టణంలోని 38వ వార్డు పటేల్‌పురలో ఓ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి నిత్యావసర సరుకులు, ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధమయ్యాయి. బాధితురాలు శశికళ తెలిపిన వివరాల ప్రకారం కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు చెలరేగడంతో అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించామన్నారు. చుట్టుపక్కల వాళ్లు, అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు